# వికీపీడియాను మూల్యాంకనం చేయడం


## పరిణామాలను గమనించడం, మరియు వ్యాసాల నాణ్యతను మూల్యాంకనం చేయడం

వికీమీడియా పౌండేషన్

అనువాదం,రూపకల్పన - విశ్వనాధ్.బి.కె.

# వికీపీడియా ఇప్పటివరకూ రూపొందినవాటిలో అతిపెద్ద విజ్ఞాన సర్వస్వం

ఇది వందలాది భాషల్లో ఉంది. సంప్రదాయికమైన విజ్ఞాన సర్వస్వంలా కాక ఎవరైనా మార్చదగ్గ విధానం కలిగివుంది. ఎవరైనా వ్యాసాలు రాయడం కానీ, వాటిని మార్చడం కానీ చేయవచ్చు, వ్యాసాల నాణ్యతలో భేదాలుండవచ్చు. మీలాంటి చదువరులకు వ్యాసం మంచిదా కాదా అన్నది గుర్తించగలగడం ముఖ్యమైన అంశం.




# వికీపీడియా అంటే ఏమిటి ?

వికీపీడియా అనేది ప్రత్యక్ష ముఖాముఖీ(ఇంటర్వ్యూ)లాగా ప్రాథమిక మూలం కాదు, విద్యాసంబంధిత పత్రంలానో, వార్తా కథనంలానో రెండవ మూలం కాదు.
వికీపీడియా ఒక విజ్ఞాన సర్వస్వం. అది ప్రాథమిక, ద్వితీయ మూలాల నుంచి సేకరించి వ్యాసాలుగా మార్చిన సమాచార భాండారం. ఇతర విజ్ఞాన సర్వస్వాల లాగానే వికీపీడియాను మొదటి స్థానంగా ఉపయోగించాలి. అది మీకు విషయంపైన విస్తృతమైన విజ్ఞానన్ని అందజేసి, అత్యుత్తమ నాణ్యత కలిగిన ప్రాథమిక, ద్వితీయ మూలాలను కనుగొనేందుకు ఉపకరిస్తుంది.

**వికీపీడియా మీకు ప్రధానంగా వీటి ద్వారా ఉపయోగపడుతుంది:**


* ఒక విషయం యొక్క స్థూల, పరిశీలన పొందడానికి
* ఆ విషయంలో సూచించదగ్గ రచనల జాబితా పొందడానికి
* సంబంధిత అంశాలను కనుగొనేందుకు

# వికీపీడియా వ్యాసాలు ఎలా రూపొందుతాయి ?


సాధారణంగా వికీపీడియా వ్యాసం మొత్తంగా ఒకేసారి తయారవదు. సవరణ సవరణకీ, తరచు వేర్వేరు రచయితల, సభ్యుల పరస్పర సహకారంతో వ్యాసాలు అభివృద్ధి చెందుతుంటాయి.
ఒక సభ్యుడు వ్యాసం ప్రారంభిస్తే, మరొకరు మరింత సమాచారం చేర్చవచ్చు, ఆపై ఇంకొకరు దాన్ని చదవడానికి తేలికగా పునర్వ్యవస్థీకరించవచ్చు.
ఏ ఒక్కరికీ వ్యాసం స్వంతం కాదు, కానీ చాలామంది తమ సమయం పెట్టుబడిగా అభివృద్ధి చేసినందున వ్యాసంపై ఎక్కువ శ్రద్ధను కలిగిఉంటారు

# వికీపీడియా వ్యాసం పరిణామాన్ని గమనించడం


ప్రతి వ్యాసమూ ఎలా పరిణామం చెందుతూ వచ్చిందో దాని పైన ఉన్న **చరిత్రను చూడండి** అన్న లంకెపై నొక్కి చూడవచ్చు. వ్యాస సంభంద గత అన్ని మార్పులు అక్కడ దొరుకుతాయి.




**చరిత్రను చూడండి** అన్న పేజీలో, ప్రతి అడ్డువరుస వ్యాసం యొక్క ఒక జరిగిన మార్పు (వెర్షన్) ని సూచిస్తుంది. ఆ వెర్షన్ చూడడానికి తేదీపై నొక్కాలి. ఒక్కో వెర్షన్ ఆ సవరణ చేయడం ద్వారా ఆ వెర్షన్ మార్పు చేసిన వాడుకరి పేరున ఉండడం గమనించవచ్చు.





కావాల్సిన మార్పుల మధ్య తేడాలను **"ఎంచుకున్న మార్పులను సరిచూడండి"** అన్నదానిపై నొక్కి ఏ రెండు వెర్షన్లనైనా పోల్చి చూడవచ్చు. మీరు రెండు వరుసల కాలమ్ లు చూస్తారు. ఎడమపక్క ముందు వెర్షన్, కుడిపక్క దానికన్నా తదుపరి వెర్షన్ కనిపిస్తాయి. రెంటిలో భేదాలు ప్రముఖంగా లేదా పెద్దగా కనిపిస్తూ వుంటాయి. ఈ సదుపాయాన్ని ఏం జరిగిందో నిర్ధారించడానికి – రెండు వెర్షన్ల నడుమ కాలంలో ఏ సమాచారం చేరిందో, తీసివేయబడిందో తెలుసుకోవడానికి ఉపయోగించవచ్చు.





**పాత కూర్పు** **కొత్త కూర్పు**

# వికీపీడియాను వాడుకరులు ఎలా మెరుగుపరుస్తారు

చాలామంది వికీపీడియా అంటే కేవలం విజ్ఞాన సర్వస్వ వ్యాసాలు అనే భావిస్తారు, వెనుకవెనుక చాలా గొప్ప కృషి జరుగుతుంటుంది, అలాగే వికీపీడియాకు చేసే సగానికి పైగా సవరణలు వ్యాసేతర విభాగంలో జరుగుతాయి.
వ్యాసాలు ఎలా రూపొందాలి, వ్యాసాల నాణ్యత, సంపాదకత్వ విధానాలు నిర్ధారించడం వంటి విషయాలు వాడుకరులు చర్చిస్తూంటారు. మీకు ఎక్కడ చూడాలో తెలిస్తే వ్యాసాల్లాగానే ఈ పేజీలు, చర్చలు అందరి పరిశీలనార్థం బహిరంగంగా ఉంటాయి.




ప్రతి వ్యాసానికి దాని చర్చ పేజీ ఉంటుంది. ప్రతి వ్యాసానికి పైన చర్చ అన్న పేరుతో లంకె కనిపిస్తూంటుంది. దాని మీద నొక్కితే వ్యాసాలు తయారుచేయడానికి ఎంత ఆలోచన జరిగిందో మీకు తెలుస్తుంది. మీరు ఏ అంశమైతే ఆలోచిస్తున్నారో దానిపై అప్పటికే చర్చ జరిగి ఉండొచ్చు. వ్యాసం యొక్క నాణ్యతపై మీకేదైనా ప్రశ్నలుండీ, దాన్ని మీకుమీరుగా అభివృద్ధి చేయలేకుంటే, మీ సందేహాలు చర్చ పేజీలో రాయొచ్చు.




చాలా ప్రశ్నలకు కొన్ని రోజుల్లోనే జవాబులు వస్తాయి, లేదా వారం దాకా మీ ప్రశ్న ఎవరి దృష్టిలోనూ పడకపోతే వ్యాసాన్ని రాసినవారిలో ఒక వాడుకరిని నేరుగా అడిగేయడం మంచి ఆలోచన, లేదా మరేదైనా సాధారణ చర్చా వేదికపై రాసి చర్చించవచ్చు. చరిత్రను చూడండి అన్న లింకుపై నొక్కి, వ్యాసానికి ఎక్కువ సవరణలు చేసిన వాడుకరిని చూడండి, ఆపైన అతని లేదా ఆమె వ్యక్తిగత చర్చపేజీలోకి వెళ్ళే లింకు నొక్కండి. ఆ వాడుకరిని ప్రశ్నలు అక్కడ అడగవచ్చు.

# వ్యాస నాణ్యతను మూల్యాంకనం చేయడం



ఉత్తమ వ్యాసాల చిహ్నాలు

వికీపీడియా వ్యాసాల నాణ్యత విస్తృతంగా మారుతూంటుంది; చాలా వ్యాసాలు మంచివి, అయితే కొన్నిటిలో లోతు, స్పష్టత ఉండకపోవచ్చు, లేదా కొన్నిటిలో పక్షపాత ధోరణలు ఉండొచ్చు, లేదా తాజా సమాచారం లేకపోయివుండొచ్చు.
ఆంగ్ల భాషా వికీపీడియాలో ఉత్తమ వ్యాసాలను "మంచి వ్యాసాలు" లేదా "విశేష వ్యాసాలు" గా గుర్తించేందుకు పద్ధతివుంది. అయితే పెద్దసంఖ్యలో వ్యాసాలు, వాటిలో కొన్ని మంచివే అయినా, ఈ హోదాలు సాధించలేదు.

ఒక వ్యాసం యొక్క సాధారణ నాణ్యత వేగంగా మీరెలా మూల్యాంకనం చేస్తారు? అందుకు రెండు ప్రధానమైన దారులున్నాయి:

* నాణ్యమైన వ్యాసాలకు ఉండాల్సిన అంశాలను తనిఖీచేయండి
* నాణ్యతాలోపాలను చూపే సాధారణ లక్షణాల కోసం చూడండి

# నాణ్యమైన వ్యాసాల్లో ఉండే అంశాలు

**సాధారణంగా, అత్యుత్తమమైన నాణ్యత కలిగిన వ్యాసాల్లో ఐదు అంశాలు ఉంటాయి:**

- **వ్యాసంలోని విషయాన్ని తేలికగా అర్థంచేసుకునేందుకు పనికివచ్చే ప్రధాన విభాగం**
- **స్పష్టమైన వ్యాస నిర్మాణం**
- **సమతుల్యమైన పరిమితి, భద్రత**
- **తటస్థమైన సమాచారం**
- **నమ్మదగిన మూలాలు**

ప్రధాన విభాగం అర్థమయ్యేలా వుండి, వ్యాసంలోని ముఖ్యమైన అంశాల సారాంశం చూపిస్తుంది. ఉదాహరణకు జీవిత చరిత్రలోని ప్రధాన విభాగంలో ఎందుకు ఆ వ్యక్తి పేరుపొందారు మరియు ఆమె ఎక్కడ జీవించారు అన్న వివరాలు ఉండాలి, కానీ ఆమె బాల్యం గురించి వివరంగా ప్రధాన విభాగంలో అవసరంలేదు, దానికి ఆ తర్వాత వచ్చే విభాగం తగినది.

నిర్మాణం స్పష్టంగా ఉండాలి. అనేకమైన శీర్షికలు, ఉపశీర్షికలు ఉన్నాయి, చిత్రాలు, బొమ్మలు తగిన స్థలంలో, అనుబంధం, పాదసూచికలు చివర్లో ఉన్నాయి. చాలావరకూ వ్యాసాలకు, విషయం కాలక్రమానుసారంగానో, నేపథ్యాన్ని అనుసరించో ఏర్పాటుచేస్తారు.

విషయానికి సంబంధించిన అనేకాంశాలు సమతుల్యంగా ఉన్నాయి.
ఏ అంశమూ వ్యాసం మొత్తాన్ని ఆక్రమించుకోదు, అన్ని ముఖ్యాంశాలకూ న్యాయం జరిగింది. బాగా ముఖ్యమైన అంశాలు వ్యాసంలో ఎక్కువ చోటు కల్పించుకున్నాయి. ఉదాహరణకు ఓ పిల్లి జాతికి సంబంధించిన వ్యాసంలో సుదీర్ఘమైన వివరణ ఆ జాతి స్వభావం గురించి ఉండి, శారీరిక లక్షణాల గురించి అతికొద్ది సమాచారం ఉండడం, అసలే సమాచారం లేకపోవడం జరిగితే అది మంచి సమతుల్యమైన వ్యాసం కాదు.

తటస్థ దృక్కోణం కలిగివుండాలి. వ్యాసాలు నిష్పాక్షికంగా రాయాలి; ఆ విషయానికి సంబంధించిన పండితుల్లో ఎక్కడైతే అనంగీకారం ఉంటుంది అనే విషయాని గమనించి ఆ విషయాన్ని అవసరమైన సమతుల్యంతో వివిధ దృక్కోణాలలో అందించాలి.
నమ్మదగ్గ మూలాల్లో వాటి ప్రస్తావనలు ఏ పాళ్ళలో ఉన్నాయన్నదాని బట్టి అనుకూల, ప్రతికూల అంశాలను చేర్చాలి. మంచి వ్యాసాలు తటస్థమైన భాషను, వాస్తవాలపై ఉద్ఘాటన కలిగివుంటాయి. వ్యాసం చదివితే ఒప్పించేందుకు రాసిన వ్యాసంలా అనిపించకూడదు, నిజమైన విజ్ఞాన సర్వస్వ వ్యాసంలా అనిపించాలి.

నమ్మదగ్గ మూలాలకు రిఫరెన్సులు ఇవ్వడం ముఖ్యమైనది. మంచి వ్యాసాలకు అనేకమైన పాదసూచికలు కింద ఉంటాయి. అనేకమైన లంకెలు వ్యాసంలో ఉంటే మీరు బాగా నాణ్యమైన వ్యాసం చదువుతున్నారకోవచ్చు. చంద్రమండలం గురించిన వ్యాసంలో నాసా వారి జాలగూడుకు లంకెలు ఇవ్వాలి కానీ అనుభవం లేని ఖగోళ శాస్త్రవేత్త బ్లాగ్ కి కాదు.

# నాణ్యతలేని వ్యాసాల చిహ్నాలు

- వ్యాసానికి పైన హెచ్చరిక బానర్ ఉంటుంది. మరిన్ని హెచ్చరిక బానర్లు వ్యాసం మరీ చిన్నగా ఉందని, విస్తరించమని కోరుతున్నవి లేదా వివరం చెప్తున్నవి అయివుంటాయి. కానీ హెచ్చరిక బానర్ వ్యాసం తటస్థతపైనో, మూలాల నాణ్యతపైనో పరిష్కారం దొరకని వివాదానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఉండొచ్చు.

- వ్యాసం ప్రధాన విభాగంలో అనేక భాషాపరమైన సమస్యలు ఉన్నాయి. ప్రధాన విభాగంతో ఉన్న సమస్యలు చాలాసార్లు మొత్తం వ్యాసంతో ఉన్న సమస్యల్ని సూచిస్తాయి. బాగా చిన్న ప్రధాన విభాగం ఆ వ్యాసం ముక్కలుముక్కలుగా అభివృద్ధి చెందిందని, ఆ క్రమంలో మొత్తం రచనపై దృష్టిపెట్టలేదని సూచిస్తూండొచ్చు.

- నిష్పాక్షికత లేని తొలగించాల్సిన మూలాలులేని అభిప్రాయాలు, తమ గురించి తాము చెప్పుకునే అంశాలు వ్యాసంలోని భాష సూచిస్తూండవచ్చు. ఉదాహరణకు, "ఆమె అత్యుత్తమమైన గాయని" అనడానికి బదులు "ఆమె ఏ ఇతర గాయని పొందని విధంగా 14 విజయాలను దక్కించుకున్నారు" అని ఉండాలి.

- వ్యాసం కొందరు లేదా పలువురు లేదా ఇతర పేరువెల్లడించని సముదాయాల గురించి పేర్కొంటుంది. ఈ వాక్యాలు మరీ సాధాగా రాయబడినవి, వీటిని వాస్తవాలతో భర్తీచేయాలి.

- విషయ సూచిక, వ్యాసం వంటివి చూస్తే వ్యాసంలో కొన్ని ముఖ్యమైన అంశాలు కనిపించట్లేదు అనిపిస్తుంది. జీవితచరిత్ర వ్యాసాల్లో ఆ వ్యక్తి జీవించిన కాలం గురించి వివరాలు వదిలేస్తే ముఖ్యమైన వాస్తవాలు లేనట్టే.

- కొన్ని విభాగాలు వాటి ప్రాముఖ్యతతో పోలిస్తే చాలా పొడుగున్నట్టు కనిపిస్తాయి. ఉదాహరణకు, ఓ సంస్థకు సంబంధించిన వ్యాసంలో మిగతా అంతా చిన్నగా ఉండి విమర్శలు అన్న విభాగం మాత్రం అతిపెద్దగా ఉంటే ఆ సంస్థకు వ్యతిరేకంగా ఆ వ్యాసం పక్షపాతం చూపిస్తోందని అర్థం.

- వ్యాసానికి అతితక్కువ మూలాలు కలిగివుండడం, వ్యాసంలో గణనీయమైన భాగాలకు పాదసూచికలు లేకపోవడం. ఒక వ్యాసం మరీ తక్కువ మూలాలు కలిగివుంటే, అది ఆ విషయానికి సంబంధించి పూర్తి సమాచారం లేకుండా రాసివుండొచ్చు.

  చర్చ పేజీలు విద్వేషపూరితమైన వ్యాఖ్యలతో నిండివుండడం. వ్యాసంపై కృషిచేస్తున్న వాడుకరులు వైరుధ్యమైన దృక్పథాన్ని గట్టిగా పట్టుకునివుండి సామరస్యానికి రాలేకపోతుంటే, వ్యాసం ఒకవైపే విపరీతంగా పక్షపాతం కలిగివుండొచ్చు, లేదా అంతగా వివాదంలేని అంశాలపై అవసరమైనంత దృష్టిపెట్టకుండా వివాదాస్పదమైన అంశాల గురించి మరీ ఎక్కువ వివరాలు

# తక్కువ నాణ్యమైన వ్యాసాల విషయంలో ఏం చేయాలి

**మీకు సమయం లేక ఆ అంశంపై విజ్ఞానం ఉంటే సమస్యలను మీరే సవరించుపై నొక్కి సరిజేయడాన్ని పరిగణించండి.**

- ఒకవేళ సమస్య తాత్కాలికమైనదేనేమో చూడండి, ఉదాహరణకి వారి నాయకుడి గురించి విమర్శనాత్మకంగా ఉన్న విభాగాన్ని ఎవరో తొలగించే ప్రయత్నం చేస్తూండడం వంటివి. చరిత్రను చూడండి నొక్కి గత కొన్ని సవరణలు చూడండి.

- సమస్య చివరి దిద్దుబాట్లలో ఉంటే దిద్దుబాట్లు రద్దుచేసి, సమస్యను తక్షణమే నష్టాన్ని పూడ్చుకోవచ్చు. ఒకవేళ ఆ సమస్య చాన్నాళ్ళ క్రితం నుంచి ఉండి, మీరు దాన్ని సరిజేసేంత సామర్థ్యం కలిగిలేను అనుకుంటే చర్చాపేజీలో సమస్యను వివరిస్తూ ఓ వ్యాఖ్య రాయండి.

- ఒకవేళ సమస్య తీవ్రమైనదైతే, ఉదాహరణకు జీవించివున్న వ్యక్తిని గురించి అసత్యమైన వాక్యాలు ఉండడం వంటివి ఐతే, సమస్యాత్మకమైన భాగాలు తొలగించేందుకు సంకోచించకండి.
ప్రత్యేకించి మీరు కృషిచేస్తున్న వ్యాసం మీ గురించో, మీ సంస్థ గురించో, మీ దేశాన్ని గురించో అయివుంటే మీ పక్షపాతం ఎటు మొగ్గుతోందో కూడా ఆలోచించుకోండి. విమర్శనాత్మకమైన విభాగాలు చాలాసార్లు ఉండదగ్గవే, మరీముఖ్యంగా వాటిని సమర్థిస్తూ మంచి మూలాలు ఉంటే. మీరు చేసిన తొలగింపు

పేలవంగా రాసిన వ్యాసం కనిపించినప్పుడు మీరేం చేయవచ్చు అన్న విషయాన్ని గురించి మరింత సమాచారం కోసం Wikipedia:writing better articles అని వెతుకుపెట్టెలో రాసి వెతకండి.

# వికీపీడియాను ఖచ్చితత్వం కోసం నమ్మవచ్చా ?

విశ్వనీయత చాలా ముఖ్యమైనది.
చాలామందికి వికీపీడియాను ఉపయోగించడం ప్రామాణికమైపోయింది,
కానీ నాణ్యమైన సమాచారమే పొందుతున్నామని మీరు ఎలా నిర్ధారించుకోవచ్చు?

వికీపీడియాను మూల్యాంకనం చేయడం: పరిణామాన్ని కనిపెట్టడం మరియు వ్యాసాల నాణ్యతను  మూల్యాంకనం చేయడం అన్న మార్గదర్శిని వికీపీడియా నుంచి మీరు వీలైనంత  ఆ కోణంలో  రాబట్టుకునేందుకు నిర్దిష్టమైన సోపానాలు కలిగివుంది..
మరింత సమాచారం కోసం చూడండి http://bookshelf.wikimedia.org

వికీమీడియా కామన్స్ లోని అన్ని చిత్రాలూ, వేరేగా పేర్కొనకుంటే CC-BY-SA లైసెన్సు కింద కానీ, సార్వజనీనంగా కానీ లభ్యం. ఈ కృతిలో ఉన్నదంతా క్రియేటివ్ కామన్స్ అట్రిబ్యూషన్-షేర్ అలైక్ లైసెన్స్ వి.3.0 (https://en.wikipedia.org/wiki/Wikipedia:CC-BY-SA) లేదా మరేదైనా తర్వాతి వెర్షన్ లో అందుబాటులో ఉంది.

వికీమీడియా ఫౌండేషన్ మరియు మరే ఇతర సంస్థకు చెందిన లోగోలు కానీ, ట్రేడ్ మార్కులు కానీ క్రియేటివ్ కామన్స్ లైసెన్స్ నిబంధనల కిందికి రావు.
వికీమీడియా ఫౌండేషన్, వికీపీడియా, వికీమీడియా కామన్స్, మీడియావికీ, విక్షనరీ, వికీబుక్స్, వికీడేటా, వికీసోర్స్, వికీన్యూస్, వికీకోట్, వికీవాయేజ్, వికీ స్పీసీస్ మరియు మెటా-వికీ ట్రేడ్ మార్క్ నమోదు పెండింగ్ లో కానీ, వికీమీడియా ఫౌండేషన్ వారి ట్రేడ్ మార్క్ కానీ అయివుంటాయి. మరింత సమాచారం కోసం, మా ట్రేడ్ మార్క్ పాలసీ పేజీ https://wikimediafoundation.org/wiki/Trademark_policy చూడండి.మా లైసెన్సింగ్ నిబంధనలు లేదా ట్రేడ్ మార్క్ విధానాలపై ఇతర ప్రశ్నల కోసం legal@wikimedia.org కి మెయిల్ చేయండి.

Design format by David Peters, Exbrook SF

10% post-consumer recycled fiber,
elemental chlorine-free process,
produced using renewable power